నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 11 సెప్టెంబరు 2024
పేజీలు 8

# నిత్యావసర సరుకులతో బయలుదేరిన వాహనాలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వరద బాధితుల సహాయార్థం 10వేల నిత్యావసర సరుకుల కిట్లను తీసుకొని విజయవాడకు వాహనాలు బయలుదేరాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా టీడీపీ తరపున వరద బాధితుల సహాయార్థం రూ.1.50 కోట్లు విలువ చేసే 10వేల నిత్యావసర కిట్లనుతీసుకొని వెళ్తున్న వాహనాలను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనిటీడీపీ నాయకులు మిగతా 2లో


వాహనాలకు పూజలు చేసి జెండా ఊపుతున్న కలెక్టర్,ఎస్పీ

## పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు

# న్యాయం చేస్తాం


మాట్లాడుతున్న న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్


మాట్లాడుతున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

- జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి,ఎన్.ఎం.డి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లు, పశుసంపద, రోడ్లు, తదితర ఆస్తి నష్ట వివరాలను అంచనా వేసే ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, తదితర ఆస్తుల నష్టాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలతో 86గ్రామాల్లో పంటలు, ఇళ్ళు, ఇతర ఆస్తులకు నష్టం జరిగిందన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 9,958 హెక్టార్‌లలో రూ. 42 కోట్ల విలువైన పంట నష్టం, 25 కచ్చ గృహాలు దెబ్బతినగా 230 పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు.ఒక పాడి గేదే, 45 గొర్రెలు మిగతా 2లో

- ఖరీఫ్ సాగులోనే కర్షకుడికి కష్టాల కడలి
- పత్తిపంట పోయే..కలుపు మొక్కలతో పోరాటం
- రెండు నెలలు అనావృష్టి..15 రోజులుగా అతివృష్టి
- పెట్టుబడులన్నీ అప్పులే..వేరుశనగ రైతు దిగులు
- పంటల భీమా పై గంపెడు ఆశలు..అందని పెట్టుబడి నిధి

**ఎమ్మిగనూరు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అన్నదాతల కలలు సకారం అయ్యేది ఎన్నడు.. గత ఏడాది కరువు నుండి తేరుకోక ముందే ఖరీఫ్ రైతుకు ఈ ఏడాది కష్టాలు తప్పేట్లు కనిపించడంలేదు.. ఈ కష్టాల కడలి నుండి బయట పడేది ఎట్టా.. చేసిన అప్పులు తీరేది ఎన్నడూ అంటూ దిగులు చెయ్యడం తప్ప.. ఈ ఏడాది మొదటి రెండు నెలలు విత్తు వేశాక వానలు పడక అనావృష్టి తప్పేట్టు లేదు అనుకున్నంతలోనే 15రోజులుగా ముంచెత్తుతున్న వానలతో అతివృష్టి కళ్లకు మిగతా 2లో


ఇటీవల అతివృష్టి వల్ల దెబ్బతిన్న పత్తి పంట

# అన్నదాత @ అతి (అనా) వృష్టి


అనావృష్టి వల్ల ఎండిపోయిన పత్తి పంట (ఫైల్‌ఫోటో)

## ఉండ్రాల బొజ్జగణపయ్య..

# ఉంటామయ్యా..


భక్తుల కోలాహలం నడుమ నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్యలు

**గడివేముల, మేజర్ న్యూస్ :** ఉండ్రాలయ్య ఉంటామయ్యా బొజ్జ గణపయ్య అంటూ యువకులు వినాయక నిమజ్జనం వేడుకల్లో కోలాహలంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వినాయకుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయం వద్ద ఏర్పాట్లు చేసిన వినాయకుని లడ్డుకు వేలంపాడగా గడివేముల చెందిన మిగతా 2లో

# అమ్మో..ఆ సర్వేశాఖ అధికారా..!


సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా కార్యాలయం

- రాజు లేని రాజ్యంలో రాజ్యాధికారం
- హడలిపోతున్న సర్వేశాఖ ఉద్యోగులు
- ప్రతి నెల కప్పం కట్టాలి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లా కేంద్రంలోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలోని ఓ అధికారి పేరు వింటేనే హడలిపోతున్నారు. రాజులేని రాజ్యంలో సదరు అధికారి రాజ్యాధికారిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కార్యాలయంతోపాటు జిల్లాలోని సర్వే మిగతా 6లో

# పేదలకు బ్యాంకర్లు అండగా నిలవాలి

- ప్రతి గ్రామంలో బ్యాంకింగ్ డే నిర్వహించాలి
- కర్నూలు జిల్లా వార్షిక బ్యాంక్ ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

2లో


క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# లంబోదరుడికి వీడ్కోలు..

- మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు..
- యువకులు కేరింతలు కోలాహలాలతో ఉత్సాహం..
- పోలీస్ బందోబస్తు మధ్య గణనాథులు ఊరేగింపు..
- డీజేల పర్మిషన్ కొరకు పోలీస్ స్టేషన్కు చేరుకున్న యువకులు..
- ఎట్టకేలకు డీజేలకు పర్మిషన్ ఇచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్..
- సాయంత్రం 6 గంటలకు నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్యలు..

2లో


నిమజ్జనానికి బయలుదేరిన వినాయకులు

# అన్నదాత @ అతి(అనా)వృష్టి

(మొదటి పేజీ తరువాయి)


ఏలూరు మార్కెట్ లో వానకు తడిసిన వేరుశనగ

కనిపిస్తూనే ఉంది. దీంతో కష్టాన్ని నమ్ముకున్న కర్షకుడు ఇటు అనావృష్టి,అతివృష్టి లతో వాన దేవుడు దోబూచులాటలో తీవ్ర నష్టాలను చవిచూడక తప్పడం లేదు. అసలే జిల్లాలో పశ్చిమ ప్రాంతం వలసలకు పెట్టింది పేరుగా మారింది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలమూరు జిల్లాకు వలసల జిల్లా పేరు గాంచిన విదానం చూశాం. నేడు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నేపద్యంలో ఆదోని డివిజన్ కూడా మరో పాలమూరును తలపిస్తుంది. వరస ఏడాదుల్లో ఇక్కడి రైతు కూలీలే కాదు రైతులు కూడా అప్పుల బాదలు తాలలేక వలస బండి ఎక్కతున్నరు అంటే ఈ ప్రాంతానికి వర్షాబావ పరిస్థితులు ఎంతటి కష్టకాలాన్ని తెచ్చిపెడుతున్నాయో పాలకులు, అధికారులు కన్నెత్తి చూడాలి. ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తి రైతు కుదేలు అయ్యారు. వర్షాల కారణంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతినిపోయింది. లక్షల్లో పెట్టుబడులు వేలలో రాబడులు ఇది నే టి అన్నదాతల పరిస్థితి.. వేరుశనగ పంటలు నీట మునిగి పోయిన దాఖలాలు ఇటీవలనే ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులలో రైతు పంటలు నీటకొట్టుకు పోవడం చూసాం.. చేతికొచ్చిన పంటలు అమ్ముకునేందుకు కూడా వీలులేకుండా వరణదేవుడి కన్నెర్రతో నీళ్లపాలు అయ్యాయి..లబోదిబోమన్నా ఆదుకునే నాథుడుదైతే లేరు.పత్తిపంట అతివృష్టి దెబ్బకు దెబ్బతిని పెట్టుబడులను తీవ్రనష్టం కలిగించింది అనే చెప్పాలి. పంటల బీమా.. పెట్టుబడి సహాయం అందింస్తారనే చంద్రన్న ప్రభుత్వంపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు రైతులోకం.. రెండేళ్లుగా పంటలు పండక పెట్టుబడులు రాక అప్పులతో సతమతం అవుతున్న అన్నదాతను వర్షాలు ఈఏడాది చాలా దెబ్బ తీశాయి.. జిల్లాలో తుంగభద్ర నది జలాలు పరువళ్లు తొక్కుతున్నా వాటిని ఒడిసిపట్టే సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడం వల్లనే అన్నదాతలకు సాగునీటి కస్టాలు తప్పడంలేదు.. గుండ్రేవుల, వేదావతి, ఆర్డిఎస్ కుడికాలువ నిర్మాణాలుఅంటూపోతున్నారే తప్ప ఎన్నికలు అయ్యాక ఆ ప్రాజెక్టుల నిర్మాణాలపై ప్రభుత్వాలు, పాలకులు దృష్టి సారించడం లేదనే అర్థం అవుతుంది. ఇక ఉన్న గురురాఘవేంద్ర, ఏపిఎస్ఐడిసి, పులికనుమ, తుంగభద్రదిగువ కాలువ, జిడిపి, హంద్రీనివా సుజలస్రవంతి పథకాలతో సాగునీటి వనరులు ఉన్నా అవి ఎక్కడికి అక్కడనే అయకట్టు కంటే ముందుగానే నానాయకట్టులకు ఉపయోగం చెందుతూ పారుతున్నాయి. జిల్లా పశ్చిమ రైతులను ఆదుకోవడానికి సమగ్రమైన సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి రైతులను రైతు కూలీలుగా మార్చకుండా చర్యలు తీసుకోవాలి.. పంటలబీమాతో పాటు పెట్టుబడి సహాయం తక్షణం అందిచే లా పాలన సాగాలంటూ ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పేదలకు బ్యాంకర్లు అండగా నిలవాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పేదలకు బ్యాంకర్లు అండగా నిలిచి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్య రీత్యా బాధపడుతున్న అప్పుల్లో ఉన్న రైతులకు, డబ్బులు లేక ఉన్నత చదువులకు వెళ్లలేని విద్యార్థులకు, పెట్టుబడి పెట్టలేక ఉపాధి లేని నిరుద్యోగ యువతకు రుణాలు అందించి సహాయం చేసే అవకాశాలను బ్యాంకర్లు పరిశీలించాలని ఆదేశించారు. విద్య రుణాలు, స్టాండప్ ఇండియా, ఎఫ్ఎల్‌సీ, పీఎంఈజీపీ, ముద్రా తదితర పథకాలు ఉన్నాయని బ్యాంకర్లు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి గ్రామాల్లో అవసరమైన వారిని గుర్తించి రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో అధికారులు, బ్యాంకర్లు బ్యాంకింగ్ డే సమావేశం నిర్వహించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యారుణాలు ఎంతమందికి మంజూరు చేస్తున్నారని బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు సంబంధించి క్రెడిట్ రేషియో 60శాతం మాత్రమే ఉందని, రుణాలు మంజూరు చేయడం వల్ల ఈ రేషియో పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఉపాధి కల్పనలో కెనరా బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ముఖ్య పాత్ర పోషించాలని ఆదేశించారు. ప్రతి ఏడాది 2వేలమందికి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని సంస్థ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ఆన్‌లైన్ లేదా షాపింగ్‌మాల్స్‌లో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జిల్లా క్రెడిట్ వార్షిక ప్లాన్ ఆవిష్కరణ:** కర్నూలు జిల్లా 2024-25 వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఆవిష్కరించారు. వ్యవసాయ రంగంలో ఖరీఫ్ రూ.2,873.90కోట్లు, రబీ రూ.1,997.16కోట్లు, మొత్తం పంట రుణాలు రూ.4,871.12కోట్లుగా ప్రకటించారు. అలాగే అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ రూ.2,318.18కోట్లు, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.88.03కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలకు రూ.469.51కోట్లు, మొత్తం వ్యవసాయ రంగానికి రూ.7,746.84కోట్లుగా ప్రకటించారు.అలాగే మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.2,560.77కోట్లు, విద్యారంగానికి రూ.198.20కోట్లు, గృహనిర్మాణానికి రూ.913.99కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలకు రూ.38.65కోట్లు, పునరుత్పాదకశక్తి రూ.32.1కోట్లు, ఇతర రంగాలకు రూ.636.7కోట్లు మొత్తం ప్రాధాన్యత రంగాలకు రూ.12,128.22కోట్లు కేటాయిస్తూ ప్రకటించారు. మొత్తం అప్రాధాన్యత రంగాలకు రూ.2,940.23కోట్లు మొత్తం రుణాలకు రూ.15,068.46కోట్లు చూపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ బి.నవ్య, ఎల్‌డీఎం రామచంద్రరావు, ఆర్‌బీఐ ఎల్‌డీఎం నవీన్‌కుమార్, నాబార్డు డీడీఎం ఎం.సుబ్బారెడ్డి, కెనరాబ్యాంక్ డీఎం రఘువీర్, ఎస్సీఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, కేడీసీసీ బ్యాంక్ సీఈవో విజయశేఖర్, బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉండ్రాల బొజ్జగణపయ్యా... ఉంటామయ్యా..

(మొదటి పేజీ తరువాయి)

అమరనాథ్ రెడ్డి 36వేల రూపాయలకు వేలం పాడి దక్కించుకున్నారు. గడివేముల మండల కేంద్రంలో మొత్తం 13 వినాయక విగ్రహాలు కొలువు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథుడిని డప్పు వాయిద్యాలతో భాజా భజంత్రీలతో సంబరాలు చేసుకుంటూ గణేష్ నిమర్జను ఉత్సవాలను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# లంబోదరుడికి వీడ్కోలు ..

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా బొజ్జ గణపయ్యలకు మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో శనివారం నుండి పూజలు నిర్వహించారు. మూడవ రోజుకు మండలంలోని అన్ని గ్రామాలలో బొజ్జ గణపయ్య లకు వీడ్కోలు పలికారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని నాలుగవ రోజు మంగళవారం లంబోదరుడికి పట్టణ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఏర్పాటు చేశారు. బొజ్జ గణపయ్యల కొలువు దీరిన రోజు నుండి మండపాల దగ్గర యువకులు యువకులు కేరింతలు, కోలాహాలు ఉత్సాహంగా నిర్వహించారు. నిమజ్జనానికి వెళ్లే బొజ్జ గణపయ్య లకు డీజే పర్మిషన్ ఇవ్వాలని యువకులు యువకులు, స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సై జి అశోక్ పర్మిషన్ కొరకు భక్తులు ఎదురు చూశారు. ఎట్టకేలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్‌రావు కలుగజేసుకొని డీజే లకు పరిమిషన్ ఇవ్వడంతో సాయంత్రం గణపయ్యలు నిమజ్జనానికి వెళ్లే సమయం ఆరు గంటలు కావడంతో గణనాథులను ఊరేగింపుగా కమిటీ సభ్యులు, భక్తులు నిమజ్జనానికి తీసుకువెళ్లారు. వెల్దుర్తి నుండి కోడుమూరు రోడ్‌లో హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు నిమజ్జనానికి గణపయ్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, ఎస్సై జి. అశోక్ పర్యవేక్షణలో తరలించారు. హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వ దగ్గర నిమజ్జనానికి వచ్చిన గణపయ్య లకు వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ అధికారులు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి గణపయ్యలను నిమజ్జనం నిర్వహించారు. హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ దగ్గర కొద్దిమంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# నిత్యావసర సరుకులతో బయలుదేరిన వాహనాలు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలోని వరద బాధితుల కోసం దాదాపు రూ.1.50కోటి విలువ చేసే నిత్యావసర కిట్లను వాహనాల్లో పంపించారన్నారు.ఒక్కో కిట్టులో ఒక కుటుంబానికి 10రోజులు సరిపడ నిత్యావసర సరుకులను పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర గొర్రెల పెంపకందారుల అధ్యక్షుడు నాగేశ్వరరావు, జిల్లాలోని టీడీపీ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సస్పెషన్‌కు గురైన శివరామయ్య, ఖలీల్ బాష


సస్పెండ్ అయిన శివరామయ్య


సస్పెండ్ అయిన ఖలీల్‌బాష

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయడంతోపాటు అధికార దుర్వినియోగానికి పాల్పడిన అప్పలాపురం పంచాయితీ సెక్రెటరీ ఖలీల్ బాష మరియు బనగా నపల్లె ఎక్స్‌టేషన్ ఆఫీసర్ శివరామయ్యలను ఉన్నతాధికారులు మంగళవారంనాడు సస్పెండ్ చేశారు. బనగానపల్లె మండల పరిధిలో లేఅవుట్లు, భవన నిర్మాణాలకు నిబంధనలకు వ్యతిరేకం గా అనుమతులు మంజూరు చేసినట్లు గుర్తించడంతో పంచాయితీరాజ్ రూరల్ డెవెలప్‌మెంట్ డైరెక్టర్ మైలవరపు క్రిష్ణతేజ ఉత్తర్వులను జారీ చేశారు. సదరు భవన నిర్మాణ అనుమతులను సరిగా పర్యవేక్షించని ఈ.వొ శివరామయ్యను కూడా బాద్యులను చేస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు మంజూరు చేయడం వల్ల సంస్థకు 23.5లక్షలు నష్టం వాటిల్లినట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది.

# పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మృత్యువాత పడ్డాయన్నారు. కాటిల్‌షెడ్ దెబ్బతిన్నందన్నారు. 206 కిలో మీటర్ల రహదారులు, 24 సిడి వర్క్స్ , 142 విద్యుత్ స్తంభాలు, 33 స్కూళ్ళలో కిచెన్ షెడ్లు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను సరిగ్గా లెక్క వేయలే దన్నారు. మీడియాలో వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా లెక్క కట్టాలన్నారు. చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో మల్లారెడ్డి కుంటకు గండ్లు పడి వరదనీరు వస్తుందని శాశ్వత ప్రాతిపదికన డిపిఆర్ నివేదిక సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎస్ఆర్‌బిసి కాలనీకి వెళ్ళె దారిలో కుందూనదిపై 2017 నుంచి బ్రిడ్జి పెండింగ్‌లో ఉందని, సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తుగా ఇండెంట్ పెట్టుకొని రైతులకు అవసరమైన యూరియా, డిఏపి ఎరువులను తెప్పించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ నుంచి కురిసిన వర్షాల వల్ల జిల్లాలోని 22 మండలాల్లో 86 గ్రామాల్లో పంట పొలాలు, రోడ్లు , ఇళ్ళు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను లెక్క వేసేందుకు బుధవారం సాయంత్రం వరకు సమయం ఉందన్నారు. పూర్తి స్థాయిలో లెక్క కట్టి నివేదికలు తయారు చేస్తామన్నారు. 90 శాతం పంట నమోదు పూర్తయిందని, 33 శాతం పైగా పంటలు దెబ్బతింటే భీమా సదుపాయం వర్తిస్తుందన్నారు. 62 హెక్టార్‌లలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 22, 205 మట్టి మిద్దెలు ఉన్నాయని, వర్షాలకు 276గృహాలు దెబ్బతిన్నాయన్నారు. మల్లారెడ్డి కుంట, గువ్వలకుంట చెరువులకు గడ్లు పడి పంట పొలాల్లోకి నీరు వచ్చి చేరిందన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దాపురం చెరువు పూర్తిగా నిండిందని, ఏ మాత్రం వర్షం వచ్చినా బండ్ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికతో ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ గోడ పత్రికలను మంత్రులు, కలెక్టర్ ఆవిష్కరించారు. నంద్యాల పట్టణానికి చెందిన పి పావనీ వరద బాధితుల సహాయార్థం రూ. 5 వేలు సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి


ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



# మాజీ జడ్పిటిసిరాలుపై హత్యాయత్నం

## – కత్తితో దాడిచేసిన కురువ మల్లయ్య
## – పరిస్థితి విషమం
## – ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



మంగమ్మను పరామర్శిస్తున్న వైకాపా ఇన్‌చార్జి మురళీరెడ్డి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో మాజీ జడ్పిటిసి రాలు అయిన దళవాయి మంగమ్మ అదే గ్రామానికి చెందిన కురువ మల్లయ్య అనే వ్యక్తి కత్తితో పొడిచి హత్యాయత్నంకు ప్రయత్నించడం జరిగింది. మాజీ జడ్పిటిసిరాలు మంగమ్మపై హత్యాయత్నం జరగడంతో మండలంలో కలకలంరేపింది. కోసిగిలోని దళవాయి మంగమ్మ అనే మాజీ జడ్పిటిసిరాలు కురువ మల్లయ్యకు సంబంధించిన పొలంను కొనుగోలు చేసినట్లు ఆవిషయంపై కొన్నిసంవత్సరాలుగా వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కొన్నిసందర్భాలలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం జరిగింది. కొన్నిరోజుల క్రితం దళవాయి మంగమ్మ ఉరుకుందరోడ్డులో ఉన్న పొలంలో బోరును వేయించారు. ఆ బోరుకు సంబంధించిన లావాదేవిల విషయంలో కొన్నిరోజులక్రితం మంగమ్మ, కురువ మల్లయ్య వాదోపవాదాలు చేసుకునట్లు కూడా తెలిసింది. అయితే మంగళవారం మంగమ్మపొలంలో ఉన్న బోరు చెడిపోవడంతో మరమ్మత్తుల కొరకు ఆమె పొలంలో పనులు చేస్తుండగా సుమారు 2గంటల సమయంలో కురువ మల్లయ్య అక్కడే ఉన్న మంగమ్మ దగ్గరకు వెళ్ళి దీనిపై వాదోపవాదాలు చేసుకున్నారు. అయితే కురువ మల్లయ్య మంగమ్మను పక్కపొలంలోకి లాగ్గెళ్ళి కడుపుకు పొవడం జరిగింది. వెంటనే మంగమ్మ కురువ మల్లయ్యను పక్కకు తోసి పరిగెత్తుకొని రోడ్డుకు రావడంతో అక్కడ ఉండే స్థానికులు విషయాన్ని గమనించి కురువ మల్లయ్య కొరకు వెతికితే అక్కడి నుండి కురువ మల్లయ్య పరారు కావడం జరిగింది. స్థానికులు మంగమ్మను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉన్నటుల తెలిసింది. యస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మాజీ జడ్పిటిసి దళవాయి మంగమ్మ (ఫైల్‌ఫోటో)

**మంగమ్మను పరామర్శించిన వైకాపా నాయకులు:** హత్యాయత్నంకు గురైన మాజీ జడ్పిటిసి మంగమ్మను కోసిగి మండల వైకాపా పార్టీ ఇన్‌చార్జి మరళీరెడ్డి బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఈ విషయం ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి తెలిసిన వెంటనే స్పందించి మురళీరెడ్డి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఉంటామని కూతురు నర్సమ్మకు, మనువడుకు ధైర్యం చెప్పారు.

# గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సంబరాలు



గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మాధవినగర్ నారాయణ పాఠశాలలో మంగళవారం గ్రాండ్‌పేరేంట్స్ డే దినోత్సవ వేడుకలను ఏజీఎం రమేష్‌కుమార్, అన్వర్‌బాష ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్ మాట్లాడుతూ భారతదేశసంస్కృతి, సంప్రదాయాల ప్రతీతకకు తాతలు, ముత్తాతలు ఆదర్శమన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ రాబోవు తరానికి గుర్తింపు ఉండాలన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందినప్పటికీ మానవ బంధాల విషయంలో దూరం పెరుగుతుందన్నారు. చిన్నారులు వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 15లోపు ఈ క్రాప్ నమోదు చేసుకోండి

## – ఈ క్రాప్ నమోదుతో లాభాలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 15వ తేదీ లోపు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పవన్‌కుమార్ పత్రికా ముఖంగా తెలిపారు. మండలంలోని రేగడగూడూరు గ్రామం రైతు సేవా కేంద్రం నందు ఈ క్రాప్ రైతుల ఈకేవైసీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పండించిన పంటను నమోదు చేసుకోవాలని ఈ క్రాప్ ద్వారా సెప్టెంబర్ 15వ తేదీ నాటికి పంట నమోదు చేయాలని విఏఏ, విహెచ్ఏ సిబ్బందికి తెలిపారు. సెప్టెంబర్ 19వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో ఈ క్రాప్ నమోదు జాబితాను ప్రదర్శనకు ఉంచుతామని, గ్రామ సభను నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఈ నెల 30వ తేదీన తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ క్రాప్ వల్ల ప్రయోజనాలు సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ పెట్టుబడి రాయితీలు, పంటల భీమా, పంట నష్ట పరిహారంతోపాటు పండించిన పంటలకు కనీస మద్దతు అమ్ముకోవచ్చునని, సాగుకు సలహాలు, సూచనలు పొందే వెసలుబాటును పొందుతారని ఏ సర్వే నెంబర్‌లో ఏ రకం పంట వేశారో, ఎప్పుడు కోతకు వస్తుంది ఎంత దిగుబడి వస్తుంది పంట నాణ్యత ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. రేగడగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన తనిఖీ చేసి 52 టన్నుల యూరియా, 20 టన్నుల డిఏపిని రైతులకు అవసరమైన మేరకు రైతులు ఎరువులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రూప, రామలక్ష్మి, సొసైటి మేనేజర్ కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఈ క్రాప్ నమోదు చేసుకుంటున్న లబ్ధిదారు

# దొంగలను పట్టేశారు.. రైతుల సాగునీటి కథ ఏంటి..?

★ పోలీసుల తీరు అభినందనీయం
★ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు బాధ్యత సీఎం తీసుకోవాలి: కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకాల్లో పడ్డ దొంగల బరతం పట్టారు పోలీసులు .. జిఆర్‌పి అదికారులు, పాలకులు మాత్రం రైతు కష్టాలు పట్టించుకోవడం లేదు దొంగలైతే దొరికారు.. సాగునీరు అందించే విషయం ఏంటని టిడిపి మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ప్రకటనలో ప్రశ్నించారు. దొంగలను పట్టుకున్న పోలీస్ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అయితే రైతుల పక్షాన నిలబడి విమర్శ చేస్తే జయనాగేశ్వరరెడ్డి మనుషులు తీవ్రంగా తనను విమర్శించారు. నాగేశ్వరరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వినతులు కోరినా నేటికి ఇక్కడి రైతు కష్టాలు తీరలేదన్నారు. కావున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జిఆర్‌పి రైతులను ఆదుకోవాలన్నారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజక వర్గాల్లో జిఆర్‌పి పథకాలకు ట్రాన్స్‌ఫార్మర్ల కోరుతూ 3 కోట్ల రూపాయల నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవలని కోరారు.



# విషాదాంతంగా ముగిసిన బాలుని గల్లంతు

**ఆళ్లగడ్డ , మేజర్‌న్యూస్ :** మండలంలోని అహోబిలంలోని తెలుగు గంగ ప్రధాన కాలువలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా లాలు భాష (13) అనే బాలుడు నీటిలో గల్లంతైన విషయం విధితమే. బాలుని ఆచూకీ కోసం ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ల బృందం గత 18 గంటలుగా గాలింపు నిర్వహించగా మంగళవారం ఉదయం బాలుని శవం కంపచెట్ల వద్ద చిక్కుకొని లభ్యమయింది. బాలుని మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. స్థానికులు కూడా బాలుని శవాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



లోకేష్(ఫైల్‌ఫోటో)

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న నిర్మల్ బాబు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రిలోని 40 నెంబరు జాతీయ రహదారిపై కడప రోడ్డులోని నయారా పెట్రోల్ బంకు ప్రక్కనే ఉన్న ఎస్ ఆర్ కె డాబాలో పని చేస్తున్న యువకుడు నిర్మల్ బాబు డాబాలో సోమవారం అర్ధరాత్రి ఉరి పోసుకోని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. డాబా యజమానుల వివరాల్లోకి వెళితే మండలంలోని శెట్టివీడు పంచాయితీకి మజరా గ్రామమైన జ్ఞానాపురం గ్రామానికి చెందిన నిర్మల్ బాబు అనే యువకుడు గత కొన్ని సంవత్సరాలు ఎస్ ఆర్ కె డాబాలో పని చేస్తున్నాడు. ఇతనికి తల్లిదండ్రులు జేష్టాది రూబెన్, సుజాత, సోదరుడు శ్రీనివాసులు, సోదరి కవితలు ఉన్నారు. సోదరుడు శ్రీనివాసులుకు వివాహం కాగా, సోదరి కవితకు ఆళ్ళగడ్డ పట్టణానికి చెందిన యువకుడితో నిశ్చితార్థం అయ్యింది. దసరా ముహుర్తాల్లో పెళ్ళి ఖాయమైంది. డ్రైవర్గా పని చేస్తున్న తండ్రి రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కొన్ని సంవత్సరాలు మానసిక స్థితి సరిగ్గా లేక పోవడంతో కుటుంబ భారాన్ని మృతుడు నిర్మలాబాబు మోస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డాబా యజమాని తెలిపి వివరాల ప్రకారం డాబాలో పని చేస్తున్న నిర్మల్బాబు ప్రతి రోజు ఉదయం డాబాకు కావలసిన సరుకులు, కూరగాయలు తనే తీసుకోచ్చేవాడని, ఈ క్రమంలో మంగళవారం ఉదయం యజమాని క్రిష్ణారెడ్డి నిర్మలాబాబఫోన్ చేయగా ఫోన్ కు సమాధానం ఇవ్వక పోవడంతో అనుమానంతో అతను డాబా వద్దకు రాగా గదికి లోపలి వైపు నుండి గడియ పెట్టి ఉండడంతోఆయన గదికి బయటి ప్రక్కన ఉన్న కిటికి ద్వారా గది లోపలికి చూడగా నిర్మల్బాబు ఫ్యాన్కు ఉరి పోసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించి, విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందజేసినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే డాబా వద్దకు చేరుకోని కన్నీరు మున్నీరయ్యారు. వారి సమక్షంలోనే గది తలుపు అద్దాలను పగలగొట్టి తలుపు తీసి, పోలీసులకు సమాచారం అందించామని యజమాని క్రిష్ణారెడ్డి తెలిపారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న ఎఎస్ఐ షేక్ అబ్దుల్ నబి డాబాలోని సిసి ఫూటేజ్ పరిశీలించి, అక్కడున్న వారిని విచారించారు. సంఘటనా స్థలం వద్దకు ప్రజలు తండోప తండాలుగా చేరుకోని గుమిగుడారు. కుటుంబ సభ్యుల ఫీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృత దేహన్ని పరిశీలించి, పోస్టు మార్టం నిమిత్తం ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నగర పాలక మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆర్‌వో జునైద్ హెచ్చరించారు. మంగళవారం మునగాల పాడు 99, రోజా వీధి 123, 124వ సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వాటి పరిష్కార స్థితిపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది హాజరు, వివిధ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జిఎం.శ్రీకాంత్, ఇంతియాజ్ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

# మాజీ మంత్రి బుగ్గన చొరవతో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో సంజీవనగర్ కాలనీ వాసులకు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు కావడం జరిగిందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మూర్తుజావలి, లక్ష్మి రెడ్డి, గూని నాగరాజు, రుద్రవరం నారాయణ, మురళీకృష్ణ తెలిపారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మంజూరు కావడంతో సంజీవ నగర్ కాలనీ వాసులకు గత కొన్నేళ్ల కల వారికి నెరవేరిందని అన్నారు. బ్రిడ్జి మంజూరు చేయించిన ఆర్థికమంత్రికి ,రైల్వే అధికారులకు కాలనీ వాసులు రామానాయుడు, నిరంజన్, తలారి మల్లికార్జున,కిరణ్, టైలర్ ఆనంద్, కటారి కొండ మద్దిలేటి, పెద్ద నాయుడు, రంగనాయకులు, నక్క శ్రీనివాసులు, శేషన్న, నడిపి సిలార్ , వెంకట రాముడు, సామ్రాట్, అమ్మని, వెంకట లక్ష్మమ్మ, దస్తగిరమ్మ పలువురు సంజీవ నగర్ కాలనీవాసులు హర్ష వ్యక్తం చేశారు.

సూర్య

బుధవారం । 11 సెప్టెంబర్ 2024

### శ్రీశైలం స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో...

# రూ.కోటి అందజేస్తా : ఎమ్మెల్యే బుడ్డా

- విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉంది
- పట్టణంలో విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వరదలు ముంచెత్తడంతో నిస్సాహయ స్థితిలో దుర్భర జీవితాలను అనుభవిస్తున్న విజయవాడ వరద బాధితులకు శ్రీశైలం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సహకారం, శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు అందిస్తానని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్‌సర్కిల్( గౌడ్ సెంటర్)లో వరద బాధితుల విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి వ్యాపార సముదాయాల వద్దకు స్వయంగా వెళ్లి విరాళాలు సేకరించారు. స్పందించిన వ్యాపారస్తులు, ప్రజలు , పోలీసులు, నాయకులు చివరకు చెంచులు కూడా విరాళాలు అందించడంతో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయాలు అందించాలని ముఖ్యమంత్రి కోరడంతో అంతా పెద్ద మొత్తాన్ని ఎలా



వరద బాధితులకు విరాళాల సేకరణ కార్యక్రమాని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

అందించాలో తెలియక సందిగ్ధంలో పడ్డానని అన్నారు. అయితే విరాళాల సేకరణ చే పట్టడం వల్ల ప్రతి ఒక్కరు ధనిక, పేద బేదం లేకుండా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం, చివరకు చెంచులు కూడా తమవంతు సహాయాన్ని అందించడంతో నియోజకవర్గ ప్రజల సహాయ సహకారాలు, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులతో కోటి రూపాయలు అందిస్తాననే ధైర్యం వచ్చిందని అన్నారు. విరాళాలకు వెళ్తే ఎంతో అప్యాయతగా పలకరిస్తు తోచిన సహాయాన్ని అందించడం సంతోకరమని, అభినందనీయమని అన్నారు. మీ కుటుంబం లాగా సేవాగుణాన్ని అలవర్చుకొని స్ఫూర్తిగా తమవంతుగా సహాయం అందిందించి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నామని చెప్పడంతో గర్వించిపోయానని అన్నారు.


వ్యాపార సముదాయల నుంచి విరాళాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే

ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి శ్రీశైలం నియోజకవర్గం అండగా ఉంటుందనే విషయాన్ని ప్రజలు నిరూపించారని ఆనందం వ్యక్తం చేశారు. చేయి చేయి కలిపి విజయ వాడ బాధితులకు సాయం అందించిన ప్రతి ఒక్కరిని ఆ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల , పట్టణ అద్యక్షులు శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, మైనార్టీ నాయకులు కలిముల్లా, అబ్దుల్లాపురం బాష, టిడిపి నాయకులు గోవిందరెడ్డి, రామ్మూర్తి, మల్లికార్జున రెడ్డి, ఓబులేసు, సుబ్బరాయుడు, దినకర్, కోయమున్నా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 104 బసాపురంలో సబ్ కలెక్టర్ పర్యటన

- సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామస్తుల సబ్ కలెక్టర్ మొర


గ్రామంలో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్, తహశీల్దార్

**ఆదోని, మేజర్ న్యూస్ :** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం 104 బసాపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సబ్ కలెక్టర్, తహశీల్దార్ శివరాముడు పర్యటించి స్మశాన వాటిక, మౌలిక వసతుల సదుపాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్ల పట్టాల మంజూరు కొరకు భూసేకరణ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎల్లెల్సీ ఛైర్మన్ రామస్వామి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సత్యన్న, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు

## శాంతిరాం విద్యార్థుల ఎంపిక




**పాణ్యం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శాంతిరాం విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలలో సాయిరాం ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన సిఎస్ఈ విద్యార్థులు శ్రీవాణి, ఉదయ్ కుమార్, శ్రీలత, జతిన్ లు ఎంపికైనట్లు తెలిపారు. వీరు విశాఖపట్నం జిల్లా అనపర్తిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతి రాముడు, ఎండి శివరాం, ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, పిడి చంద్రారెడ్డి లు అభినందించారు.

## తుమ్మలవాగును కోడుమూరు ఎమ్మెల్యే పరిశీలన


తుమ్మలవాగును పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని తుమ్మలవాగును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మంగళవారం పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులు తుమ్మలవాగుకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మండల నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## నిత్యావసర కిట్లు అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ ప్రభుత్వం సహాయార్థం కింద నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.


కిట్లు అందజేస్తున్న దృశ్యం

### ఉద్యోగ అవకాశాలను

## సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే కె.ఈ

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనిఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధూరి ఆధ్వర్యంలో మెగా జాబ్ మెళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. గతంలో ఉద్యోగ అవకాశాలులేని నిరుద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం పలు కంపెనీలు మన వద్దకొచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నా రని ప్రతి ఒక్కరు సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివా రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బత్తిన వెంకట్రాముడు, తుగ్గలి నాగేంద్ర, రామానాయుడు, బత్తిన లోకనాథ్, కడవల సుధాకర్, మీరా హుసేన్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు

## ఆత్మహత్యల ముందు సమస్యలు చిన్నవి



**పాణ్యం, మేజర్‌న్యూస్ :** ఆత్మహత్యల ముందు సమస్యలు మరీ చిన్నవని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు నాయక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యల ముందు సమస్యలు మరీ చిన్నవని వాటి పరిష్కారానికి తమ సమస్యలను తోటి వారితోపంచుకోవాలని పేర్కొన్నారు. ఆత్మహత్యతో ఒక్కరికి సమస్య తీరితే ఎంతోమందికి సమస్య మిగిల్చిన వారవుతారన్నారు. తక్కువ వారితో తమ స్థాయిని పోల్చుకోరాద న్నారు. పరిస్థితులకు అనుకూలంగా నడుచుకోవాలి అన్నారు. మిమ్మల్ని మీరు తక్కువ అంచనా వేసుకోవడం వల్లే సమస్యలు ప్రారంభమవుతున్నాయి అన్నారు. ఉద్వేగాలకు, కోపాలకు లోను కాకూడదు అన్నారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే ముందు ఒక క్షణం తోటి వారికి తమ సమస్యను వివరిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వీలైనంతవరకు సమస్యల పరిష్కారానికి మానసిక వైద్యులను సంప్రదించాలన్నారు. ఓర్పుతో ఉంటే సమస్య పరిష్కారం చాలా సులభం అన్నారు. ఆత్మహత్యలకు ఆర్థిక సమానత్లే ఎక్కువ కారణమవుతున్నాయి అన్నారు. వందేళ్ళ బంగారు భవిష్యత్తును ఒక్క క్షణంలో బలి చేసుకోరాదన్నారు. ఆత్మహత్యల వల్ల సమస్యలు పరిష్కారం కావన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్నచిన్న కోరికలకు ఆత్మహత్యలు చేసుకుని పెద్ద సమస్యను తల్లిదండ్రులకు మిగిల్చరాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ అశోక్ కుమార్ , మానసిక వైద్యులు డాక్టర్ శరత్చంద్ర, డా.రవూఫ్ ఇబ్రహీం, డాక్టర్ వెంకట రామిరెడ్డి, ఈసీఈ హెచ్ ఓ డి సోఫియా ప్రియదర్శిని, స్టాఫ్ నర్స్ భవ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, మద్దూరు పిహెచ్ సి వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### గతుకుల రోడ్లలో ఇరుకున్న టిప్పర్..

# స్తంభించిన రాకపోకలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ః** హొళగుంద, ధణాపురం ఆర్ఆండ్‌బి రోడ్డు అధ్వన్నంగా మారిన విషయం అందరికి తెలిసిందే. గతుకుల రోడ్లులో వాహనాలు నడవలేక ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతున్నాయి. మంగళవారం హెబ్బటం,నాగనాథనహళ్లి రోడ్డు మార్గంలో గతుకులో ఒక టిప్పర్ గుంతల్లో ఇరుక్కుని అడ్డంగా ఆగిపోవడంతో మార్గంలో నడిచే వాహనాల రాకపోకాలకు స్తంభించిపోయాయి. దింతో వాహన చోధకులు, ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోన్నారు. పలువురు సహయంతో ఇరుక్కున్న టిప్పర్‌ను తోయడంతో యధావిధిగా రాకపోకాలు సాగాయి.రోడ్డుకు పెద్ద పెద్ద గుంతలు పడడంతో వాహనాలు నడవలేకపోతునాయి.పడిన గుంతలకు కనీసం మట్టిని వేయాలని సంబంధిత శాఖాధికారులకు మొరబెట్టుకున్న స్పందించడంలేదని వాహన చోధకులు, ప్రయాణికులు విమర్శిస్తున్నారు. హొళగుంద, ధణాపురం ప్రధాన రోడ్డును అటు అధికారులు, ఇటు పాలకులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.ఇప్పటికైనా రోడ్డు దుస్థితిని చూసైనా వెంటనే మరమ్మత్తులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# సోదరభావంతో పండుగలను జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ - మత పెద్దలతో శాంతియుత సమావేశం

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** సోదర భావంతో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఈ నెల 15 న వినాయక నిమజ్జనం, 16 న మిలాద్- ఉన్ -నబీ పండుగలను పురస్కరించుకుని శాంతియుత (పీస్ కమిటి) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలు, జిల్లా స్థాయి అధికారులతో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ..కర్నూలు జిల్లా మత సామరస్యంలో ఆదర్శంగా, స్ఫూర్తిగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవం ప్రశాంతంగా జరుగుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. అందరూ సహకారం అందించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటా మన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సంప్రదాయంగా, భక్తి వాతావరణంతో వినాయక నిమజ్జనం ఉండాలి. 2000 విగ్రహాలు నిమజ్జనం కావచ్చన్నారు. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకోవా లన్నారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తామన్నారు.అందరూ ఐక్యమత్యంతో మంచి భావనతో ఉండడం సంతోషకరమన్నారు. కర్నూలు



మున్సిపల్ కమీషనర్ పి.వి రామలింగేశ్వర్ మాట్లాడుతూ మనోభావాలను గౌరవించుకుంటూ సంతోషంగా ఉండాల న్నారు. మున్సిపల్ శాఖ తరపున అన్ని సహాయ, సహకారా లు అందిస్తామన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల కొరకు 480 మున్సిపల్ శానిటరీ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. వినాయక్ ఘాట్ ల వద్ద పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలుతీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బార్లు , వైన్ షాపులు బంద్ చేయించాలని కోరారు. అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్స్ లు జరగకుండా చూడాలన్నారు. సెప్టంబర్ 16న మిలాద్ ఉన్ నబి పండుగ ఉంటుందని వివిధ ప్రాంతాల నుండి ర్యాలీలు ఉంటాయని మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాల ఏర్పాట్లు చేయాలని ముస్లిం సోదరులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమీషనర్ పి.వి రామలింగేశ్వర్ , కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, పవన్ కిషోర్, రామయ్య నాయుడు, నాగరాజ రావు, మురళీధర్ రెడ్డి ,మధుసూదన్ గౌడ్, మన్సురుద్దీన్, శ్రీధర్, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ సలాం, మౌలానా అబ్దుల్ ఖదీర్, ప్రతాపరెడ్డి , పూల రంగస్వామి, మహమ్మద్ పిర్, పర్వేజ్, మద్దిలేటి, వేణుగోపాల్ జోగయ్య శర్మ, అబ్దుల్ రజాక్, ఫైర్ సర్వీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతో

# వ్యాధులు దూరం

### యర్రగుంట్ల, ఏ కోడూరు లో వైద్య శిబిరాలు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని ఏ కోడూరు పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు తెలిపారు. మంగళవారం మండలంలోని ఏ కోడూరు,యర్రగుంట్ల గ్రామాలలో స్థానిక వైద్య సిబ్బందితో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల సీజనల్‌లో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.గ్రామ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా వీధుల వెంట బ్లీచింగ్ చెల్లించి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది యర్రగుంట్ల సిహెచ్ఓ థెరిస్సా , ఏ కోడూరు సిహెచ్ఓ హైమావతి ఆధ్వర్యంలో పలు కాలనీలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందజేశారు. రోగులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణ నాయక్, ఏఎన్ఎమ్ విజయమ్మ,ఆశ కార్యకర్తలు రాజకుమారి, విజయరాణి,తదితరులు పాల్గొన్నారు.



యర్రగుంట్ల లో రోగులకు వైద్యసేవలు అందజేస్తున్న సిబ్బంది

# ఘనంగా గణేష్ నిమజ్జనం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఓర్వకల్లు హుస్సేనాపురం గ్రామాలలో బొజ్జ గణపయ్య విగ్రహాల నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు గణనాథుడికి మూడు రోజులపాటు ఉండ్రాలతో నైవేద్యాల సమర్పించి గణనాథుడి విగ్రహాలను ట్రాక్టర్ల పై ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ తప్పేట్లు డాన్సులు చేశారు . సమీప చెరువులు వాగుల వంకలలో నిమజ్జనం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు,ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్ వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.




వరద బాధితులకు 1500 కిట్లు నిత్యావసర సరుకులు సిద్ధం చేసిన లారీ

### రాజధాని బాధితులకు

## నిత్యావసర సరుకులు సిద్ధం : వీరభద్ర గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు రావడంతో రాజదాని ప్రాంతం ముంపుకు గురై అల్లకల్లోలం అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ వరద బాధితుల కోసం ఆలూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి 750 రూపాయల ఒక కిట్ ధరతో 1500 కిట్లను రాజధానికి అందించారు. నిత్యావసర సరుకులలో బియ్యం-5 కేజి లు, కందిపప్పు, వంటనూనే, ఉప్పు, గోధుమ రవ్వ, .గోధుమ పిండి, చక్కెర, చింతపండు, కారం, పసపు. పప్పు దినుసులు, సర్ఫ్, సబ్బులు కలిపి ఒక కిట్టుగా చేసి లారీలో లోడ్ చేసి పంపించడం జరిగిందని తెలిపారు.

## వినాయక పూజలో పాల్గొన్న విరుపాక్షి

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన హాలహర్వి లో వినాయక చవితి వేడుకల్లో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం హాలహర్వి లో వెంకటేశ్వర స్వామి ప్రతిమతో కూడిన వినాయక విగ్రహం చూపరులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా నిర్వహకులు ఎమ్మెల్యే విరుపాక్షిని ఆహ్వానించగా వారు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వినాయకుడు ఆది దేవుడని అందరి దేవుళ్ళ కంటే ముందు విఘ్నాలు తొలగించే వినాయకుడికే ప్రథమ పూజలు చేస్తారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షికి నిర్వాహకులు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో నిర్వాహకులు ఉమేష్,పరశురాముడు, హార్దగేరి శీనప్ప,సుంకులు,డాక్టర్ కృష్ణ, వీరేశప్ప లు పాల్గొన్నారు.



## వరద బాధితులకు విరాళం సేకరణ


ఈర్నపాడు లో విరాళాలు సేకరిస్తున్న టిడిపి నాయకులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాదితులకు అండగా మండల టిడిపి నాయకులు నడుంబిగించారు.శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు బండిఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రజల నుండి విరాళాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.ప్రజల నుండి సేకరించిన సొమ్మును తమ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర రెడ్డి ద్వారా సిఎం రిలీఫ్ ఫండ్ గా అందజేయనున్నట్లు తెలిపారు.వరద బాధితులకు ఆదుకోవడంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కి తోడుగా మండల నాయకులు కూడా తలో చెయ్యి వేసి అండగనిలుస్తున్నమన్నారు.బాధితులను ఆదుకోవడంలో టిడిపి పార్టీ ముందు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరమటూరు సాయిబాబా రెడ్డి, బండి ఆత్మకూరు మధు,జాకీర్ ఖాన్, బి కోడూరు చలమయ్య, వెంగళరెడ్డి పేట శ్రీను, ఈర్నపాడు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మొలగవల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో వినాయక నిమజ్జనంలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఎస్ బి ఐ కాలనీలో ఎంపిటిసి బంగారు సునంద పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో వందమంది యువకులు నృత్యాలు చేస్తూ డ్రమ్స్ లతో నిమజ్జనం నిర్వహించగా శ్రీ కృష్ణ దేవాలయంలో యాదవ సంఘం యువకులు వివిధ వేషా ధారణలతో ప్రజలను ఆకట్టుకున్నారు. రాత్రి డిజె లు,డ్రమ్స్ లతో చిందులు వేస్తూ ఊరే గింపు చేశారు. కార్యక్ర మంలో యువకులు సూరి యాదవ్, జగదీష్, నరేష్, కృష్ణ పాల్గొన్నారు.


వినాయక నిమజ్జనంలో ఎస్ బి ఐ కాలనీ యువకులు


శ్రీ కృష్ణ దేవాలయంలో కొలువైన గణేష్ విగ్రహం తో యాదవ సంఘం యువకులు

# పాత్రికేయ గణేశుడికి ఘనంగా పూజలు


అన్నదాన నిర్వహిస్తున్న దృశ్యం


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడికి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాల్గవరోజు మంగళవారం ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్ బృందం స్నేహల్, ఎల్లగౌడ్, సిటీకేబుల్ సూరి, అశోకగౌడ్, శివ, చెన్నయ్య, రమేష్, నరసింహ, రవి, రామక్రిష్ణరెడ్డి, రఫిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీ బృందం మాట్లాడుతూ 9రోజులపాటు ప్రత్యేకంగా పూజలు నిర్వహణలో ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, భక్తులు పాల్గొన్నారు.

# అమ్మో ..ఆ సర్వేశాఖ అధికారా..!

(మొదటిపేజి తరువాయి..)

శాఖ ఉద్యోగులు కప్పం కట్టాలని తనదైన పంథాలో ఆదేశిస్తున్నారు. ఆయన నుంచి ఫోన్ వస్తే ఉద్యోగులు వణికిపోతున్నారు. పెద్దా, చిన్న తేడా లేకుండా తన క్రింది స్థాయి ఉద్యోగులు మొదలుకొని సిబ్బందితో నోరు పారేసుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్లితే.. జిల్లా కేంద్రంలోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో ఏడి ఉన్నతాధికారిగా వ్యవహరిస్తారు. గత ఏడి హరికృష్ణ పదోన్నతిపై పొరుగు జిల్లాకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఇన్‌చార్జి పాలన సాగుతుంది. ప్రస్తుతం అనంతపురం జిల్లా ఏడి రూప్లనాయక్ ఇన్‌చార్జి ఏడిగా వ్యవహరిస్తున్నారు. అదే కార్యాలయంలో పని చేసే ఓ అధికారి తానే ఉన్నతాధికారిగా పెత్తనం చేలాయిస్తున్నారు. సదరు అధికారి పేరు వింటేనే ఉద్యోగులు, సిబ్బంది వణికిపోతున్నారు. ఉద్యోగుల పట్ల అగౌరవంగా మాట్లాడుతుండటంతో చిన్న బుచ్చుకుంటున్నారు. జిల్లాలోని ఉద్యోగులు ప్రతి నెల తనకు కప్పం కట్టాలన్న సంకేతాలను అందిస్తున్నారు. జిల్లా కార్యాలయంలో పని చేస్తే ఖర్చులు ఉంటాయని, ఆ ఖర్చులు జిల్లాలోని ఉద్యోగులే భరించాలని చెబుతున్నారు. సెలవు పెట్టిన రోజుల్లో సైతం జూమ్ మీటింగ్‌ల పేరుతో ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రెగ్యులర్ ఏడి లేకపోవడంతో కార్యాలయంలో ఆయన పెత్తనం చెలాయిస్తున్నాడు. జిల్లా కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు సెలవు పెట్టి వెళ్ళిందుకు సిద్ధం అవుతున్నారు. ముందుగా జిల్లా, రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళె ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లేని పక్షంలో కార్యాలయం ఎదుట నిరసనకు దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



నిమజ్జన ఘాటును పరిశీలిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నేడు జరగబోయే గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, గౌరవ సలహాదారు టంగుటూరు శీనయ్యలు తెలిపారు. మంగళవారంనాడు మండలంలోని కైప చెరువు దగ్గర నిమజ్జన ప్రదేశాన్ని ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు టంగుటూరి శీనయ్య, అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగరాజు, కోడినాగేష్ బాబు, న్యాయవాది నాగేంద్ర రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు విజయవంతం కావడానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మరియు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కమిటీ సభ్యుల కృషి ఎంతగానో ఉందన్నారు. నేడు నిమజ్జనం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు సర్కిల్ పరిధిలో వాహనాలన్నీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచినీటి సౌకర్యం కైప చెరువు దగ్గర కూరగాయల శేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పెట్రోల్‌బంకు సమీపంలో , కైప నిమజ్జనం ఘాటు వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకదార శేష ప్రసాద్, సాగర్, టీచర్ మనోహర్, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయంలో విధులు

సచివాలయ భవనాలను మార్పు

**చాగలమర్రి,మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మండల కేంద్రమైన చాగలమర్రిలో నిర్మించిన 2 నూతన సచివాలయ భవనాలలో మంగళవారం నుండి సేవలు ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సిపి ప్రభుత్వంలో పాలనా సౌలభ్యం కోసం గ్రామ, వార్డు సచివాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో 5 సచివాలయ భవనాలు అవసరం కాగా అందులో 4 నూతన భవాలను నిర్మించింది. అందులో తెలుగుగంగ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన 2 భవనాల నిర్మాణం పూర్తి కావడంతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన కాలంలోనే సచివాలయాలు ప్రారంభమై సేవలకు నోచుకున్నాయి. పోలీసు స్టేషన్ సమీపంలో, కోటగడ్డ వీధిలో ఏర్పాటు చేసిన 2 సచివాలయ భవనాల నిర్మాణం పూర్తై అప్పటి ఎంఎల్ఏ గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఎంఎల్సి గంగుల ప్రభాకర్‌రెడ్డిలు లాంఛనంగా శిలాఫలకాలు ఆవిష్కరించి ప్రారంభించారు. అయితే అంతలోనే ఎన్నికలు సమీపించటంతో సేవలకు నోచుకోలేదు. అప్పటి నుండి 4 సచివాలయాల సేవలు తెలుగుగంగ కార్యాలయం సమీపంలో నిర్మించిన సచివాలయ భవనాలలోనే కొనసాగుతుండేవి. అయితే ప్రస్తుతం వాటిలో ఉన్న 1వ సచివాలయాన్ని పోలీసుస్టేషన్ వద్ద ఉన్న నూతన భవనంలోకి, 5వ సచివాలయాన్ని కోటగడ్డ వద్ద నిర్మించిన మరోక నూతన భవనంలోకి మార్చి మంగళవారం నుండి సిబ్బంది సేవలను ప్రారంభించినట్లు ఎంపిడిఓ తెలిపారు. 2వ సచివాలయ సేవలను సంతమార్కెట్ వద్ద విధులు కొనసాగిస్తున్నారు. ఐదు సచివాలయాలు భవనాల్లో విధులు కొనసాగించడం జరుగుతుంది.

# వరద బాధితులకు చేయూత - కొంక బ్రదర్స్

**- టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు**



వరద బాధితులకు కిట్లు సిద్ధం చేస్తున్న టీడీపీ నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** విజయవాడలో వరద బాధితులకు అండగా సీఎం చంద్రబాబు నాయుడు నిలిచారని ఆయనకు చేదోడుగా తమవంతు సహకారం అందిస్తున్నామని టీడీపీ సీనియర్ నాయకుడు కొంక ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వరద బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా భావిస్తూ, లారీలో నిత్యావసర సరుకుల లారీని మంగళవారం విజయవాడకు జెండా ఊపి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఆదోని నుంచి వెయ్యి నిత్యావసర కిట్లు సమకూర్చారన్నామన్నారు. 5కేజీల బియ్యం, కందిపప్పు, ఉప్పారవ్వ, చక్కెర, గోధుమ పిండి, వంట నూనె, చింతపండు, కారం,పసుపు, జిలకర్ర, ఆవాలు కలిపిన కిట్టు విలువ రూ.960లు ఉంటుందన్నారు. సుమారుగా 1000కిట్లు రూ.900కోట్ల విలువ గల సామాగ్రిని విజయవాడకు తీసుకెళ్ళి అక్కడ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సహకారంతో విజయవాడలోనే సింగనగర్, అయ్యప్పస్వామి గుడి, భవానిపురం, ప్రసాదపాడు, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో నేరుగా బాధితులకు పంపిణీ చేస్తామన్నారు. ఆదోని ప్రజలు ఇప్పుడే ఇబ్బందులతో ఉండడంతో కేవలం మా కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు బత్తిన కుబేర్‌నాథ్,సిద్దార్థ నాయుడు, బాబు నాయుడు, శ్రీనివాస్ ఆచారి, తదితరుల సహకారంతో కిట్లను సమకూర్చుకొని సరుకులు ఏర్పాటు చేశామన్నారు. దాతలుముందుకొచ్చి వరద బాధితులను ఆదుకొని మానవత్వం చాటుకునేందుకు ఇదే మంచి తరుణమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన కుబేర్‌నాథ్, బీసీసెల్ ప్రచార కార్యదర్శి తిమ్మప్ప, జిల్లా కార్యదర్శి బుద్దారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, నాయకులు వెంకటేష్ వాల్మీకి, మాదాసు, వీరేష్,కల్లుపోతుల రంగన్న, మాజీ ఎంపిటీసీ రంగన్న, రంగస్వామి నాయుడు, బాలాజీ వలమన్న, మదిరె వీరేష్, తదితరులు ఉన్నారు.

# హజ్ యాత్ర గడువు పెంపు

- మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** హజ్ యాత్ర కోసం గడువును పెంచినట్లు మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మొదట ఆగస్టు 13 నుంచి ప్రారంభించి సెప్టెంబర్ 9 వరకు నిర్ణయించిందన్నారు. ధరఖాస్తులన్నీ ఆన్‌లైన్ ద్వారా స్వీకరించడం కోసం కేంద్ర హజ్ కమిటి దేశ వ్యాప్త ప్రకటన చేసిందన్నారు. మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధన ప్రకారం అనుమతించబడుతుందన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

# అతిసారపై అప్రమత్తంగా ఉండాలి



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** అతిసార పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం అర్బన్ సెంటర్ మెడికల్ అధికారి ఆధ్వర్యంలో పట్టణంలోని చాంద్‌వీధి ,కంబగిరి వీధి, పద్మా నగర్ వీధులలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. ప్రజలు అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలని, కలుషిత నీరు తాగవద్దని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. అదేవిధం గా తినే పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే తినాలని ,మూతలు పెట్టాలని, రెండుసార్లు కన్నా బేదులుఅయిన వెంటనే దగ్గర్లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అర్బన్ సెంటర్ కానీ వచ్చి వైద్యం చేయించుకోవాలని అవగాహన కలిగించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు నీళ్లలో కలుపుకొని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు,ఎంపిహెచ్ దస్తగిరి రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుండి శ్రీ పుట్లూరు మరెమ్మ మాత తిరుణాల



అమ్మవారి తిరుణాల (ఫైల్‌ఫోటో)

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పుట్లూరు గ్రామంలో వెలసిన శ్రీ మాత మారెమ్మ తిరుణాల సందర్భంగా ఈ నెల 15 నుండి 20 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలు తెలిపారు.ఈ నెల 15 న ఆదివారం శుక్ల ద్వాదశి ఉదయం 11 నుండి 1 గంల వరకు ముఖ ద్వార పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 16న సోమవారం శుక్ల త్రయోదశి నాడు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 17న అమ్మవారికి ప్రత్యేక పూజలు ,కుష్మాండబలిపూజలు నిర్వహిస్తామన్నారు.అలాగే ఈ నెల 18 నుండి 20 వరకు బండలాగుడు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.ఈ నెల 15నుండి 20 వరకు భక్తాదులకు ఆలయ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కావున భక్తాదులందరూ తిరుణాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తిరుణాలను విజవంతం చేయాలని కోరారు.

# ప్రజల సౌకర్యార్థం మట్టి రోడ్డు ఏర్పాటు



సర్పంచ్ హైమావతి మట్టి రోడ్డును వేయిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు వీధులలో మట్టి రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు గుంతలు పడ్డ రోడ్డుకు మట్టిని వేసి గుంతలు పూర్చినట్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి తెలిపారు. గ్రామంలో చింతల ముని నల్లారెడ్డి స్వామి వారి దశమి ఉత్సవం సందర్భంగా గ్రామంలో గుంతలు పడిన రోడ్డుకు మర్మత్తు లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, నూర, జిలాని, రంగస్వామి, ఫక్కుద్దీన్, రజాక్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



కేపీ తాండలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిడిపిఓ తేజేశ్వరి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని కెపి తాండ, మూడు రాళ్లపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సిడిపిఓ కతేజేశ్వరి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లోని పలు రికార్డులను పౌష్టికాహార నిల్వలను పరి శీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడికేంద్రాలు సమయపాలన పాటిస్తూ తెలవాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు సహాయకులపై ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించాలని, బాలింతలకు గర్భవతులకు చిన్నారులకు పౌష్టికాహార విశిష్టతను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని రజక సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె చేసిన పోరాటాలపై కొన్ని ఆదారు ఆమె ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణుడు ధర్మయ్య గోపాల్ రామకృష్ణ మద్దిలేటి పెద్ద హుస్సేన్ అమ్మ సునీత సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలుద్దాం..



**వెల్దుర్తి ,మేజర్ న్యూస్:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని విజయవాడ వరద బాధితులకు అండగా నిలుద్దామని వెల్దుర్తి మండల తెదేపా నాయకులు, శ్రీగిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎల్ ఈ,జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పత్తికొండ నియోజక వర్గ శాసనసభ్యులు కేఈ. శ్యాం బాబుకు మూడు లక్షల రూపాయలచెక్కును అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సూచనల మేరకు వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఎల్ఈ,జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మానవత్వంతో బాధ్యతగా ప్రతి ఒక్కరు తమ వంతుగా సాయం చేసేందుకు ముందుకు రావాలని వరద బాధితులకు అండగా నిలుద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధన గట్టు వెంకటేశ్వర్లు, మల్లికార్జున,సూరి, హరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలతో ఆసుపత్రులు కిటకిట

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు జ్వరాలు, వాంతులు,బేదులతో ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. రెండు రోజులుగా పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రులలో వైద్య చికిత్స కోసం రోగులు వెళ్తున్నారు. ఎక్కువ శాతం జ్వరం, వాంతులు ,బేదులతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆసుపత్రి చుట్టూ క్యూ కట్టారు. కలుషితనీరు, బయటి తినుబండారాలు తినడం ద్వారానే ఈ రోగాల బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కలుషిత నీరు త్రాగడం వలన పిల్లలు, పెద్దలు అతిసార బారిన పడే అవకాశం ఉందని అత్యవసరమనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య సహాయం తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సుజాత సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణంలో అతిసారతో మహిళ మృతి చెందిన విషయం విధితమే..

# ఎల్లెల్సీకాలువలో కొట్టుకువస్తున్న కళేబరాలు

**- ఎక్కడివి అక్కడే తొలగించాలి**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎల్లెల్సీ కాలువలో రెండు మూడు రోజులకు ఒక్క సారైనా ఎదో ఒక జంతువు కళేభరం కొట్టుకు వస్తుంటుంది. దీంతో ఆ నీరు మొత్తం కలుషితం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక 0 చేస్తున్నారు. ఎమ్మిగనూరు ఎగువ ప్రాంతం నుంచి కళేభరాలు నీటిలో కొట్టుకువచ్చే సమయంలో చూసిన వారు కళేభరాన్ని ఎక్కడివి అక్కడే కాలువ నీటి నుం చి తొలగించాలని కాలువ పరివాహక గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చాలా గ్రామాల ప్రజలకు ఎల్లెల్సీ నీరే తాగునీరుగా వాడుతారు. కావున కాలువ నీటిని శుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

# 66మంది గర్భవతులకు రక్త పరీక్షలు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** దేశ ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైద్యాధికారణి ఫిర్దౌస్. డాక్టర్ రవికుమార్ అధ్వర్యంలో సుమారుగా 66మంది గర్భవతులకు రక్త పరీక్షలు చేయించడం జరిగిందని వైద్యాధికారులు విలేకరులకు తెలిపారు. గర్భవతులకు బిపి వంటి పరీక్షలు చేయించి హైరిస్క్ కల్గిన గర్భవతులను గుర్తించి ఆదోని ఎం. సి. హెచ్. కు సూచించడం జరిగినట్లు వారు తెలిపారు. అదే విధంగా గర్భవతులకు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారు మంచి ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. అలాగే రక్త హీనత కల్గిన వారికి ప్రతి మంగళవారం. శుక్రవారం ఐరన్ మాత్రలు సుక్రోస్ ఇంజెక్షన్ ఎక్కించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో స్టాఫ్‌నర్సు విజయశాంతి.సూపర్ వైజర్లు లక్ష్మినరసమ్మలుసూపర్‌ల్యాబ్ టెక్నీషియన్స్ ఖదీర్ బాషా. ఫార్మసీస్ట శ్రీదేవి. ఆరోగ్య కార్యకర్తలు. ఆశావర్కర్ల. తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయానికి రూ.25వేలు విరాళం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి దేవస్థానం నందు ఆలయ అభివృద్ధి కొరకు తిరుపతి వాస్తవ్యులు హరినాథ్ వారి కుటుంబ సభ్యులు రూ. 25వేలు విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరమ్మకు అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో జరిగిన వేళాల్లో టెంకాయ వేలం ద్వార 36లక్షా25వేలు వేలాలద్వార అమ్మవారికి ఆదాయం సమకూరింది. కూల్‌డ్రింకు షాపుకు సరైన వేలం రానందున రద్దు చేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

# విజయవాడ వరద బాధితులకు అండగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజయవాడ 47 డివిజన్ ఇన్చార్జిగా ఉంటూ వరద బాధితులకు భరోసా ఇస్తున్నారు. వరద బాధితులకు అం డగా ఉండాలని మంత్రి లోకేష్ విజయవాడ లోని స్థానిక 47వ డివిజన్ ఇంచార్జీగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను నియమించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ 47వ డివిజన్లోని చిట్టినగర్ ప్రాంతంలో పర్యటించి అక్కడి పరిస్థితులను స్థానిక ప్రజలతో అడిగి తెలుసుకొని వారు పడే ఇబ్బందులను స్వయంగా చూడడం జరిగింది. అక్కడి ప్రజలతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మమేకమై ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వారికి తాము అండగా ఉండి త్వరలోనే అన్ని ఇబ్బందులను తొలగిస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఏ అవసరం వచ్చినా తెలియజేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి వెంటనే స్పందించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చెప్పడం జరిగింది. ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ యంత్రాంగం అంతా విజయవాడలోనే ఉండి24 గంటలు కష్టపడి పనిచేస్తున్నారు అని భూమా అఖిల ప్రియ చెప్పడం జరిగింది. వరద బాధితులను ఆదుకునేందుకు పనిచేస్తున్న అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.

# బుడమేరు వరద బాధితులకు మేము సైతం

**-గోనెగండ్ల టీడీపీ నాయకులు విరాళం**



విరాళ నిధులను మండల కన్వీనర్కు అందజేస్తున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** బుడమేరు వరద బాధితులకు మేము సైతం అంటు గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ నజీరాసాహెబ్, ప్రధాన కార్యదర్శితిరుపతయ్య నాయుడు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు బుడమేరు వరద బాధితులకు ఆర్థిక సహాయం సేకరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపుతో మేము సైతం అంటు గోనెగండ్ల మండలం నుంచి ఒక్క రోజులో రూ. 1.67 లక్షలను సేకరించామని తెలిపారు. బుడమేరు వరద కారణంగా విజయవాడలోని పలు కాలనీలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సేకరించిన నిధులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయనిధికి జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కులుమాల రాముడు, పెద్దనేలటూరు శిల్పిశ్రీనివాసులు, శేషప్పనాయుడు, పలు గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు చోటెక్కడా..

**-పట్టించుకోండి మహా ప్రభో..**

**-డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న మిడుతూరు బస్టాండు -పడకేసిన పారిశుద్ధ్యం..**





**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు బస్టాండ్ఆవరణలో డంపింగ్‌యార్డు మురికి కుపంలా తలపిస్తుదని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. పాలకుల అశ్రద్ధ నా... పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా... పారిశుద్ధ సమస్య గ్రామంలో పట్టిపీడిస్తుందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. బస్టాండ్‌తో పాటు సామాజిక ఆరోగ్యం కేంద్రం,కురువ పేట ,రామాలయం వీధి,ఛాకలిపేట, జంగిలి సాహెబ్ దర్గా ప్రక్కన,ఆవరణలో ఇళ్లలో చెత్త ,నీరు నిలబడి దోమలకు నిలయంగా మారి పారిశుద్ధ్యం లోపించి వైరల్ పివర్స్, డెంగ్యూ ,అతిసారా, డయేరియా వ్యాధులు వ్యాపించవచ్చని స్థానికులు మండిపడుతున్నారు. గతంలో డ్రై డే గా పాటించి ప్రజలకు వ్యర్థాల పై పంచాయతీ అధికారులు ఏఎన్ఎంలు అవగాహన కల్పించేవారు ఎక్కడైనా వ్యర్థాలు కనిపిస్తే తొలగించేలా సూచనలు ఇచ్చేవారు పారిశుధ్యం పట్టించుకునే నాథుడే లేదని విమర్శలు వస్తునాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించి వ్యాధుల ప్రబలతున్న.. మన ఇల్లు బాగుంటే చాలు పరిసర ప్రాంతాలు మనకెందుకు అని ప్రజలు ఎవరికి వారే అనుకుంటూ ఇళ్లలోని చెత్తను నిర్లక్ష్యంగా బహిరంగ ప్రదేశాలలో పారవేస్తునడంతో ఇందుకు కారణం కావచ్చు. ఇటువంటి వారిపై అధికారులు జరిమానాలతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**దోమల నివారణకు చర్యలు ఎక్కడ :** గతంలో దోమల నివారణ చర్యలో భాగంగా మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడము దోమల మందు పిచికారి చేయడం జరుగుతూ ఉండేది వర్షాకాలం మొదలైనప్పటినుండి ఆ చర్యలు చేపడుతున్నట్లు దాఖలాలు కనబడటం లేదు దీంతో మురికికాలువలలో దోమలు విజృంభిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధికి**

# రూ.10లక్షల విరాళం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వరదలతో నష్టపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు ఎంతోమంది ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి తన మూడు నెలల వేతనం రూ. 5లక్షలతోపాటు ఎమ్మిగనూరు నియోజవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన రూ. 5 లక్షల కలిపి మొత్తం 10 లక్షల రూపాయల విరాళాన్ని సీఎం చంద్రబాబుకు చెక్కును మంగళవారం అందజేశారు.



# కుందూ నదిలో భారీగా మందుల వ్యర్థాలు

**ఉయ్యాలవాడ,మేజర్ న్యూస్ :** ఉయ్యాలవాడ సమీపంలోని కుందూనదిలో మంగళవారం భారీ ఎత్తున మందుల వ్యర్థాలు ప్రత్యక్షం కావడంతో ప్రజలు విస్మయానికి గురయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కాలంచెల్లిన మందులు టానిక్ సీసాలను కుందూ నదిలో వేయడంతో మందుల వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా నదిలో తేలుతూ కనిపించాయి. పర్యావరణ పరిరక్షణ గురించి ఒకవైపు అధికారులు చెబుతూ..మరోవైపు ఇలాంటి చర్యలకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ మందుల వల్ల జలచరాలు చనిపోయే ప్రమాదంతో పాటు గాజు సీసాలు పగిలిపోయి వాటిని తొక్కినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అయితే ఈ మందుల వ్యర్థాలు ఈ ప్రాంతానివా? నదికి ఎగువన పారావేశారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఎందుకంటే కుందూ నది ప్రస్తుతం ఉదృతంగా ప్రవహిస్తున్నది. ఏది ఏమైనా ఇలా చేయడం మాత్రం సరికాదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.



### సంక్షేమ పథకాల నిధులను

# సద్వినియోగం చేసుకోవాలి

- నంద్యాల జిల్లాను రోల్ మోడల్‌కు తేవాలి
- జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మెన్ బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 25శాఖలకు సంబంధించి 43 సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా వందల కోట్లు వెనక్కి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయిని సక్రమంగా సద్వినియోగం చే సుకుని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అందరం కలిసికట్టుగా పనిచేసి నంద్యాల జిల్లాను రోల్‌మోడల్‌గా ఉంచేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. విద్యాశాఖలో 700కోట్లు వినియోగించుకోకపోవడం వల్ల వెనక్కి వె ళ్లిపోవడం బాధాకరమన్నారు. భూ సమస్యలకు సంబంధించి ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయని క్రయ విక్రయాలు జరిగినా రిజిస్ట్రేషన్ కావడం లేదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తున్నారు కాని వాటికి శాశ్వత నీటి వనరులు కల్పించడం లేదన్నారు. నందికొట్కూరు, పాములపాడు, బనగానపల్లె, సంజామల తదితర మండలాల్లో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సొసైటీ నిధులను సక్రమంగా వినియోగించుకుని రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. మండల స్థాయిలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ నిమిత్తం కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన ఎంపీ కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలును పటిష్టవంతంగా చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 70వేల హెక్టార్లలో రైతులు మోనోక్రాపింగ్ పంటలకే పరిమితమై 9నెలల కాలం పంట పొలాలను నిరుపయోగంగా ఉంచుతున్నారన్నారు. జిల్లాలోని రైతులకు భూసార ఆరోగ్య కార్డులు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో 400హెక్టార్ల ఆయిల్‌ఫామ్ సాగుకు 100హెక్టార్లలో ఆయిల్ ఫాం సాగవుతున్నాయని, మిగిలిన 300 హెక్టార్లలో సాగుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ ఏడిని ఆదేశించారు. ప్రతి హెక్టార్‌కు 71వేల సబ్సిడీ వస్తుందన్నారు. గోస్పాడు కేజీబీవీ పాఠశాలలో నీటి సౌకర్యం సరిగ్గా లేదని ఎంపీపీ కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి తీసుకుని రావాలన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్‌చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద కొత్త పథకాలు ద్వారా ట్యాపులు మంజూరు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈని సూచించారు.




మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

## మహానందీశ్వరుని హుండి ఆదాయం రూ. 35.20 లక్షలు



మహానంది క్షేత్రంలోని హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



పల్నాడు జిల్లా నుంచి లెక్కింపుకు వచ్చిన భక్తులు

**మహానంది , మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలోని ఉభయ దేవాలయాలలోని హుండిల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణ లో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఆలయంలోని అభిషేక మండపంలో నిర్వహించిన ఈ లెక్కింపులో ఆలయంలోని హుండిల ద్వారా రూ.34,11,230 లు రాగా, అన్న ప్రసాదం ద్వారా రూ. 92438 , గో సంరక్షణ ద్వారా రూ. 16,408, కలసి మొత్తంగా రూ.35,20,076 లు లభించినట్లు ఈవో తెలిపారు. ఈ మొత్తం 49 రోజులకు సమకూరిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ తరుపున నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, దేవస్థానం ఎఇఓలు మదు, వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు, అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్లు, వివిధ జిల్లాల నుంచి వచ్చి భ్రమరాంబిక సేవా సమితి, తిరుమల బాలాజీ, బాలాజీ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేకించి ఈ లెక్కింపుకు పల్నాడు జిల్లా నుంచి దాదాపు 30 మంది సభ్యులు వచ్చి లెక్కింపులో పాల్గొన్నారు.

### రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే

## ప్రతి కార్యకర్త లక్ష్యం



బాధ్యతలు స్వీకరిస్తున్న పరిగెల మురళీక్రిష్ణ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యమని డీసీసీ అధ్యక్షుడు పరిగెల మురళీక్రిష్ణ అన్నారు. కర్నూలు జిల్లా డీసీసీ నూతన అధ్యక్షునిగా పరిగెల మురళీక్రిష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు పార్టీకి పునాది లాంటి వాని, ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా ఫలితంగా ఉంటుందని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. నా మీద నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించి అధిష్టానానికి రుణపడి ఉంటానన్నారు. కాంగ్రెస్‌లోని సీనియర్లు, జూనియర్లు అందరినీ కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. అనంతరం పలువురు పరిగెల మురళీక్రిష్ణను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ డీసీసీ అధ్యక్షుడు సుధాకర్‌బాబు, మాజీ డీసీసీ అధ్యక్షుడు బాబురావు, నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు క్రాంతినాయుడు, లక్ష్మినారాయణ, దేవిశెట్టి ప్రకాష్, రమేష్‌యాదవ్, మురలీకృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు పీజీ నరసింహులుయాద్, బజారన్న, వెంకటరెడ్డి, సత్యనారాయణగుప్తా, మహేంద్రనాయుడు, దిలీప్‌దోకా, చంద్రశేఖర్, పశుపల ప్రతాప్‌రెడ్డి, కె.నాయుడు, నాగశేషులు, మారుతిరావు, ఏవినాయుడు, అనంతరత్నం, మహిళా నాయకురాలు ప్రమీల, వెంకటసుజాత, లలిత, హైమావతి, సాయిభార్గవి, కరుణమ్మ పాల్గొన్నారు.

## పెచ్చులూడి పడుతున్న ఉర్దూ పాఠశాల పైకప్పు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని రాఘవేంద్రనగర్‌లో ఉన్న ఉర్దూ పాఠశాల పైకప్పు పెచ్చులూడింది. పాఠశాలలోని తరగతి గది పైకప్పు పెచ్చులూడుతుండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు పెచ్చులు తమపై పడతాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్పందించి పాఠశాల పైకప్పుకు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.



పెచ్చులూడిన పైకప్పు

## వరద బాధితులకు కర్నూలు ఎంపీ సహాయం



సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న ఎంపీ నాగరాజు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** విజయవాడలోని వరదబాధితులకు తన వంతు సహాయం చేయడానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ముందుకు వచ్చారు. విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి ఆయన వరద బాధితుల సహాయర్థం రూ.10లక్షల చెక్కును అంజదేశారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా నిలిచిన ఎంపీ నాగరాజును సీఎం అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చిన తోచిన సహాయాన్ని అందించాలని ఎంపీ నాగరాజు కోరారు.

## మైనార్టీ శాఖ మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంతి ఎన్‌ఎండి.ఫరూక్‌ను మంగళవారం స్థానిక స్టేట్ గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.



పూలబొకే అందజేస్తున్న దృశ్యం

## వినాయక నిమజ్జన ఘాట్‌ను మంత్రి, ఎస్పీ పరిశీలన



వినాయక ఘాట్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నేడు నంద్యాలలో జరుగనున్న వినాయక నిమజ్జనం ఘాట్‌ను మంత్రి ఫరూక్, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా వేర్వేరుగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్ల గురించి ఎస్పీ ఆరా తీశారు. వినాయక ఘాట్ మరియు కుందూనది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా ఎస్పీ పరిశీలించిన అనంతరం అధికారులకు సూచనలు అందించారు. వినాయక విగ్రహాలు బయలుదేరి మొదట శ్రీనివాస సెంటర్, బైర్మల్ వీధి, విక్టోరియా రీడింగ్ రూమ్, గాంధీ చౌక్ , జామియా మసీదు, ఆత్మకూరు బస్టాండ్, అనంతరం ఘాట్‌లోని చెరువు కట్ట వద్ద విగ్రహాలు ఎత్తే భారీ క్రేన్లను, డ్రైవర్లను, గజ ఈతగాళ్ళతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 527 విగ్రహాలు నిమజ్జనం చేయనున్నారన్నారు. పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. ఆయన వెంట డిఎస్పీ సంతోష్, సీఐలు ఏరిషావలి, మల్లిఖార్జున గుప్త, గణేశ్‌ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ మంగళవారం రాత్రి వినాయక ఘాట్‌ను పరిశీలించారు. టీడీపీ రాష్ట్ర యువనాయకుడు ఫయాజ్‌తో కలసి ఆయన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిఎస్పీ యుగంధర్ బాబు, సీఐ సుధాకర్‌రెడ్డి, మల్లిఖార్జున, గంగిశెట్టి విజయ్‌కుమార్, నిమ్మకాయల సుధాకర్, గోవిందనాయుడు, పల్లె వెంకట సుబ్బయ్య, చలంబాబు, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్న ఎస్పీ



ఉత్సవ కమిటి సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి